# మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన సిపి



2 లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
బుధవారం | 31 | జనవరి | 2024 | పేజీలు : 8





## దరిద్రాన్ని చవిచూస్తున్న వృత్తిదారులు

## విజ్ఞానం పోకడలో కొట్టుమిట్టాడుతున్న జనాలు

## ఎక్కడ చూసినా రెడీమేడ్స్ ప్రభావం

# కనుమరుగవుతున్న కులవృత్తులు...!



ఖానాపురం జనవరి30 మేజర్ న్యూస్ (సూర్య): అంతా గందరగోళంతో నడుస్తున్న నేటి విజ్ఞాన సమాజంలో కొట్టుమిట్టాడుతున్న జనాలు కొన్ని సంప్రదాయాలను పక్కన పెట్టేస్తున్నారు. అందులో ముఖ్యంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన కులవృత్తులు రోజురోజుకు కనుమరుగవుతున్న వైనం. తాతల నుండి వస్తున్న కులవృత్తులో మానుకోలేక ఎటు వెళ్లలేక కొందరి జీవనం అగమ గోచరంగా తయారైంది. ''కులవృత్తికి సాటి రాదు గువ్వల చెన్న'' అనే ఒకప్పుడు సామెత ఉండేది ప్రస్తుతం ఆ సామె తలకు అర్థాలే మారిపోయాయి నమ్ముకుంటే పట్టేడు అన్నం కూడా దొరకదన్న నగ్నసత్యం తీయించుకోలేక భార్య పిల్లలతో వలస పోలేక పల్లెల్లో బ్రతక లేక కుమ్మరి, కమ్మరి, మేదరి, రజక,పద్మశాలి, ఎరుకలి తదితర వృత్తులకు చెందినవారు నేడు కటిక దరిద్రాన్ని చవిచూస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కులవృత్తులు కాస్త విజ్ఞాన పకోడాలతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందన్నది పెద్ద చెప్తున్నా మాట. కూటికోసం కోటి విద్యలు అన్నట్లు కడుపు నింపుకోవడానికి నేటి కాలం పుష్కలమైన మార్గాలు ఉన్నాయి. అయితే కులవృత్తులు చెందిన కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసి కష్టపడిన పిడికెడు అన్నం దొరకడం లేదు. జిల్లా నలుమూలల ఈ కుల వృత్తులు ఇప్పటికే వంశపారపారంగా వృత్తుల్లో కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు అవసరాలకు దృష్ట్యా *మిగతా 2లో..*

# సర్పంచులకు పంచ్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

## పది పాస్ అయితేనే సర్పంచ్ పదవి వరెంచలా కొత్త చట్టం తెచ్చిన కేంద్రం



ఇనుగుర్తి జనవరి 30 మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం కొత్త ముసాయిదా చట్టాన్ని తీసుకొని వచ్చింది 10 పాస్ అయితేనే సర్పంచుల పది పాస్ అయితేనే సర్పంచి 10 వర్తించేలా కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకొని వచ్చింది ఈ చట్టాన్ని అంగీకరిస్తూ తెలంగా ణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది విషయంపై తెలంగాణ లోని విద్యావేత్తలంతా కేంద్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందంటూ కొనియాడారు.



# మహాత్మా గాంధీకి ఘనమైన నివాళులు

## పాల్గొన్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

2 లో

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

## పరకాల సిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



2 లో

### కనుమరుగవుతున్న

## కులవృత్తులు...!



మొదటి పేజీ తరువాయి.. వృత్తిని వదులుకోలేక ఈ వృత్తిపై ఆధారపడి జీవన సాగిస్తున్నారు నాటు బళ్ళు తయారు చేసి వడ్రంగులు పరిస్థితి మరియు దయనీయంగా మారింది. పండు చక్రాలు ఎన్ని చేసినా తమ బతుకు చక్రాల ముందుకు నడవక జీవితా న్ని దారిద్రంతో గడుతున్నామని అంటున్నారు. వీరిలో కొంతమంది మాత్రమే నాటు బళ్ళు తయారీలో నైపుణ్యం ఉన్నవారే వీరు రెక్కలు ముక్కలు చేసుకున్నా పూట గడవడం కష్టం కష్టతరం అవుతుంది. వీరు నాటు బళ్ళు నాగళ్ళు తదితర వస్తువులు తయారు చేస్తూ వ్యవసాయానికి పనికివచ్చే పరికరాలు తయారు చేస్తున్నారు. నాటుగొల్ల టయానికి ఐదు నెలల సమయం ఉంటుందని మిగిలిన సమయంలో వ్యవసాయ కూలీలుగా వెళ్లి జీవన సాగిస్తున్నామనితెలిపారు. మరికొంతమంది భవన నిర్మాణం కర్ర పనికి వెళుతున్న బోర్వ్యాలు పారలు కొడవళ్ళు వంటి వస్తువులు తయారు చేస్తున్నారు. చేసిన తర్వాత వాటిని గూడూరు, కొత్తగూడ, నెక్కొండ, గంగారం వలస సంతల్లో అమ్ముతున్నారు. ఎన్ని కుండా లమ్మిన తమకు తగ్గ కూలి లభించడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. ఎన్ని గంపలు చేసినా గిట్టుబాటు ధర రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లోనికి గ్రామాల్లో ఈ కులవృత్తులు చేసుకునే జీవన యానం చేస్తున్న నాయి బ్రాహ్మణుల తో పాటు పలు కులవృత్తులు కనుమ అయ్యేట్లు పడుతున్నాయి. ప్రస్తుతం ఎంత విజ్ఞానం అభివృద్ధి చెందుతున్న పూర్వకాలం నుండి వస్తున్న కులవృత్తులు ఇలా కనుమరుగవుతున్నాయి. బాధాకరమని పెద్దలు పాతతరంవారే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కుల వృత్తులకు మళ్ళీ ప్రజల్లో ఆదరణ లభించే చర్యలు చేపట్టాలని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే ప్రభుత్వంరుణం సంవత్సరానికి ఎంతో కొంత ఇస్తున్నప్పటికీ అవి సరిపోవటం లేదని బ్యాంకులోని రుణాలు ఇప్పించాలని ఆ కుల వృత్తుల అంటున్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 30, మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయములో విధులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది గాంధీజీ కి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ్, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్. ఐ లు, ఇన్స్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీకి ఘనమైన నివాళులు



### పాల్గొన్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 30,మేజర్ న్యూస్ (సూర్య): స్వాతంత్ర్య సంగ్రామంలో భారత దేశం కోసం ప్రాణాలర్పించిన పూజ్యనీయులు బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశం మందిరంలో అమరవీరుల స్మృత్యర్థం కార్యక్రమాన్ని నిర్వహించారు.అమరులైన ఎందరో మహానుభావుల అమరవీరుల స్మృత్యర్థం ప్రతి సంవత్సరం జనవరి, 30 న అమర వీరుల స్మృత్యర్థం దినోత్సం సందర్భంగా కలెక్టర్ అధికారులతో కలిసి 2 నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.స్వాతంత్ర పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం జనవరి 30 వ తేదీన గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బారత స్వతంత్ర పోరాటం లో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులై త్యాగధనులుగా నిలిచారన్నారు. వారి త్యాగాలను స్మరిస్తూ భావి తరాలకు తెలియజేయడం మన బాద్యత అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అమరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్, డేవిడ్, ఏ.ఓ. వెంకటరమణ, కలెక్టరేట్ సిబ్బంది ,జిల్లా అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



పరకాల, జనవరి 30, సూర్య న్యూస్: వైద్య సేవల కోసం ఆసుపత్రి కి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం పరకాల సామాజిక వైద్య శాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిహెచ్సిలోని ఓపి, ఐపి, పేషంట్స్ వార్డు, ఫార్మసి, ల్యాబ్ , ప్రసూతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది కృషి చేయాలన్నారు.

ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఓపి, ఐపి సేవలతో పాటు ప్రసూతి సేవలను మెరుగు పరచాలన్నారు. కలెక్టర్ వెంట హనుమకొండ డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ , సామాజిక వైద్య శాఖ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన పోయిన పరకాల

## పంటల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉన్న రైతులు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




పరకాల, జనవరి 30, సూర్య న్యూస్ : గల పాలకుల నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గ్రామ స్థాయిలో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రె డ్డి అన్నారు. మంగళవారం పరకాల మండలం పోచారం గుట్ట ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్రెడ్డి అడిషనల్ కలెక్టర్ మహేందర్ జితో కలిసి సందర్శించారు. పోచారం గుట్ట పైకి ఎక్కి చుట్టు పక్కల భూములను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పంటల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ముందు ఉన్నారని పేర్కొన్నారు. రెవెన్యూ , జిఎస్టి అధికంగా ఇస్తున్నారని అభివృద్ధిలో మాత్రం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన పాంతంగా మిగిలిపోయిందని తెలిపారు. ఎన్నికల సమ యంలో పరకాల ను విద్యా వైద్య ఉపాధి రంగాలతో పాటు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చేసి పరకాల కు గుర్తింపు తీసుకు రావాలని ప్రజలు కోరడం జరిగిందని తాను ఎమ్మెల్యే గా గెలిచిన మ రుక్షణం నుండి ఆ దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు. భూమి ఉంటే అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని , భూమి లేకుంటే ప్రభుత్వ పథకాలు సంస్థలు ఏర్పాటు చేయ లేని పరిస్థితి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం ఆ ప్రాంత ప్రజల అభివృద్దికి ఉపయోగపడేలా కృషి చేసేందుకు పోచారం గుట్ట ప్రభుత్వ భూమిని సందర్శించడం జరిగిందన్నారు. రైతులు నిరుద్యోగ యువతకు ఆదాయం పెంపొందించే దిశలో ప్ర యత్నమే పోచారం గుట్ట ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్ 625 ప్రభుత్వ గుట్టగా 235 ఎకరాలు ఉన్నదని అందులో 101 ఎకరరాలు గుట్ట ప్రాంతం 88 ఎకరాలు భూమి అసైన్ భూమి అందులో 38 ఎకరాలు రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిగితా 50 ఎకరాలు అసైన్ మిగిలి ఉందని తెలిపారు. రైతులు , నిరుద్యోగ యువత ను దృష్టిలో పెట్టుకొని రైతులకు న్యాయం చేస్తూనే ఇంటిగ్రేటెడ్ ప్రాసెస్ యూనిట్ ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యతగా తీసుకోవడం జరుగుతుందని అందుకు 100 ఎకరాలు ఉంటే ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలు ముందుకు వస్తాయన్నారు. వారం రోజుల్లోగా గ్రౌండ్ సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వాటి పరి రక్షణ కు కృషి చేస్తూనే వాటిని ఏ విధంగా ప్రజా ప్ర యోజనాలకు వినియోగించుకోవాలని చిత్తశుద్ధితో ప్రణాళికతో తాను పని చేస్తానని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రశాంత వాతావరణంలో రైతులకు న్యాయం జరిగేలా తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని రైతులు సహకరించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, నిరటి అశోక్, చందు, కుమారస్వామి, అర్జున్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలలో గాంధీ వర్ధంతి వేడుకలు




మహాదేవపూర్. జనవరి 30, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డి .రమేష్, ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ సందర్బంగా వైస్ ప్రిన్సిపల్ చంద్రపల్కల ప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర సంగ్రామం లో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించి, స్వాతంత్రొ సాధించిన చిరస్మరనీయుడు మన జాతి పిత మహాత్మా గాంధీజీ అని కొనియాడారు, ప్రతి ఒక్కరూ గాంధీ అడుగు జాడల్లో నడ వాలని ,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు, దేశం అభివృద్ధి చెందటం యువత చేతుల్లోనే ఉందని సరియై న లక్షం తో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత్,సదాశివ్, సదానందం,సంధ్య, శ్వేత,నాగలక్ష్మి,శైలజ, పోచయ్య, పిన్నయ్య లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు,

## ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



మహా ముత్తారం జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: మహా ముత్తారం మండల అభివృద్ధి కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఎంపీడీవో ఆధ్వర్యంలో మంగళవా రం నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మహత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం శ్రీనివాస్ రావు, ఏఈ పిఆర్ యం రమేష్ బాబు, పర్యవేక్షకులు పి రమేష్ బాబు, కోర్లకుంట సర్పంచ్ నవీన్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు వేణు,శివశంకర్, ఐకేపి సిబ్బంది కార్యాలయ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లు, ఈజియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతుల వినతి మేరకువెంటనే స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్

### చెరువులను సందర్శించిన ఎస్సారెస్పీ అధికారులు

నెల్లికుదురుజనవరి 30 మేజర్ న్యూస్(సూర్య) గ్రామంలో ఎస్సారెస్పీ కాలువనీళ్లు రావడంలేదని ఎమ్మెల్యే మురళి నాయక్ కు రైతులువినతి పత్రం అందజేయగా వెంటనే ఎమ్మెల్యేమురళి నాయక్ స్పందించారనిగ్రామ రైతులుఅన్నారు .మంగళవారం మండలంలోనిమునిగలవిడు గ్రామంలోమామిడికుంట నడిమి చెరు వులను ఎమ్మెల్యే ఆదేశానుసారం ఎస్ ఆర్ ఎస్పి అధికారులు డిఈ రాందాస్,ఏ ఈకిషన్ నాయక్ సందర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాలువ నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి తమకు తెలియజేశారని తొందర్లోనే పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోటి రాజు,దేవేందర్,సతీష్,యాకన్న, వెంకన్న, బుచ్చయ్య ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల, జనవరి 30, సూర్య న్యూస్: పరకాల పట్టణానికి చెందిన సినియర్ జర్నలిస్ట్ నేరెళ్ల పరుశురామ్ ఇల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్తో దగ్ధం కాగా మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. చల్లా వెంట ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

### చల్లా పరామర్శ....

హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురైన దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల యుగేందర్ పార్థీవ దేహాన్ని మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. యుగేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రధాత గాంధీజీ



## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జనవరి 30, సూర్య న్యూస్ : యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత గాంధీజీ అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అహింసా మార్గంలో పయనించి , ఆయుధం పట్టకుండా భారత దేశం నుండి ఆంగ్లేయులను తరిమి కొట్టి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన సమరయోధుడు గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్తులను ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాలి: ఎమ్మెల్యే రేవూరి

ప్రభుత్వ ఆస్తులను ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాలి తప్ప అధికారులు నిర్లక్ష్యం చేయరాదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.



మంగళవారం పరకాల పాత మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని ఆయన అధికారులతో కలిసి కలియ తిరిగారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ఆస్తుల వివరాలు ఏ వి ధంగా ఉపయోగించుకుంటున్నారు ... ఆదాయం ఏ విధంగా వస్తుంది అని కమిషనర్ శేషాంజనేయస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రజా అవసరాలకు ఉపయోగించుకోవాలి తప్ప అధికారులు నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ కళాశాల్లోనే నాణ్యమైన: ఎమ్మెల్యే రేవూరి

ప్రైవేట్ కళాశాల కంటే ప్రభుత్వ కళాశాల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోడ పోస్టర్ల ను , కరపత్రాలను అధ్యాపకులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రభుత్వ కళాశాల పట్ల అవగాహన పెంచి నమ్మకాన్ని కలిగించాలన్నారు. గోడ పత్రికలు , కరపత్రాలు పంపిణీ చేయడంతో సరిపోదని ప్రభుత్వ కళాశాల పట్ల ప్రజలకు ఉన్న అపోహ లను తొలగించి నమ్మకాన్ని పెంచాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

# మేరు సంఘం జిల్లా అధ్యక్షులుగా పెండ్యాల సత్యనారాయణ ప్రమాణ స్వీకారం



మహాదేవపూర్. జనవరి 30. మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా మేరు సంఘం జిల్లా అధ్యక్షునిగా పేండ్యాల సత్యనారాయణ సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేశారు.
జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అడక్ కమిటీ సలహాదారులు తాళ్ల సంపత్, మేరు సంఘం వరం గల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల రమణ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు,అనంతరం జిల్లా అధ్యక్షులు పెండ్యాల సత్యనారాయణకు మహదేవపూర్ మండల అధ్యక్షులు కోక్కు రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్‌లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల నరసింహస్వామి కార్యదర్శి కోక్కు మధుకర్ మేరసంఘం మహ దేవపూర్ మండల గౌరవ అధ్యక్షులు కొక్కు శ్రీనివాస్,అధ్యక్షులు కోక్కు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అడప రాజారమణయ్య, కోశాధికారి పెండ్యాల రాజయ్య .తదితరులు పాల్గొన్నారు.

# మోకు దెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ



సంగెం జనవరి 30(మేజర్ న్యూస్ సూర్య);మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనం ఆవరణలో మంగళవారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ క్యాలెండర్ ను సంఘం ప్రతినిధులు ఆవిష్కరణ చేశారు. కల్లు వృత్తి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఆదుకోవాలని చెట్లు ఎక్కేవారందరికి సేఫ్టి మోకులను ప్రభుత్వం ఉచితంగా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రచార కార్యదర్శి గుళ్ళపల్లి ఉమెందర్ గౌడ్ ,మండల శాఖ అధ్యక్షులు గుళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్ నాయకులు ఆగపాటి రాజు గౌడ్ ,చెరుకు యాదగిరి గౌడ్, దొమ్మటి దర్శనం గౌడ్ ,మచ్చ వెంకన్న గౌడ్. కుమార్ గౌడ్, కోడూరి సంపత్ గౌడ్ లతో పాటు పలువురు సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌కు విక్రమ్ ఎంపిక




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఈ నెల 12న సిద్దిపేటలో జరిగిన స్టేట్ కబడ్డీ టోర్నమెంట్ లో హనుమకొండ జిల్లా జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించి మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు లచ్చి నాయక్ తండాకు చెందిన భూక్య దేవదాస్ కుమారుడు భూక్య విక్రమ్ ఫిబ్రవరి 1న బాచుపల్లి హైదరాబాద్ లో జరిగే నేషనల్ కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపికయ్యాడు. ఈ విషయాన్ని జిల్లా కబడ్డి అసోసియేషన్ కార్యదర్శి ఒలంపిక్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజిత్ ఖాన్, హన్మకొండ ప్రెసిడెంట్ సారంగపాణిలు మంగళవారం తెలిపారు. హనుమ కొండ జిల్లా అసోసియేషన్ మెంబర్ కోచ్ గా వ్యవ హరించిన కృష్ణారెడ్డి, అక్రమ్ ఖాన్ ల సహాయ శక్తులతో సాయి అకాడమిలో శిక్షణ పొందుతూ ఎంపిక అవడం జరిగింది.ఈ సందర్భంగా విక్రమ్ కి పలువురు హనుమకొండ జిల్లా క్రీడాకారులు, నాయకులు ఉపాధ్యాయులు, గోర్ సేవా జిల్లా నాయకులు, గ్రామస్తులు, తండావాసులు అభిమానించారు.

# మిర్చి పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దు



### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..

### కేసముద్రం మార్కెట్లో మిర్చి కొనుగోల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

### గిట్టుబాటు ధర కల్పించాలని వ్యాపారస్తులకు సూచన

కేసముద్రం,జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చి పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మిర్చి కొనుగోలును ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ..ఇటీవల సోకిన వైరస్ వల్ల మిర్చి పంట దిగుబడి తగ్గిందని, కొంత మేరకు మిర్చి తాలు గా ఏర్పడిందని,నాణ్యత ప్రమాణాలు పాటించి, మిర్చి పంటను మార్కెట్ లోనే విక్రయించి ప్రభుత్వ గరిష్ట మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.మార్కెట్ పని దినాలలో తెల్లవారు జాముననే తమ మిర్చి పంటను మార్కెట్ కు విక్రయానికి తెచ్చి లాట్ నెంబరు పొందాలని ఎమ్మెల్యే మురళి నాయక్ రైతులకు సూచించారు. అదేవిధంగా రైతులు శ్రమించి పండించిన మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎమ్మెల్యే మురళి నాయక్ వ్యాపారస్తులను కోరారు. కాగా ఇంతకాలం తమ మిర్చి పంటను అడ్డగోలుగా,అతి తక్కువ ధరకు, 3,4 శాతం కమిషన్ కు దళారులకు విక్రయించి నష్టపోయిన రైతన్నలు కేసముద్రం వ్యవసాయం మార్కెట్లో మిర్చి కొనుగోలు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇకనైనా తమ పంటకు గిట్టుబాటు ధర లభిస్తుందేమోనని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కేసముద్రం మార్కెట్లో మిర్చి కొనుగోల్లు ప్రారంభించేందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్ ను డిఎంఓ ప్రసాదరావు, మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు శాలువాతో ఘనంగా



సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి చిదురాల వసంతరావు, ఓలం మురళి, కాంగ్రెస్ పార్టీ ఇనుగుర్తి మండల అధ్యక్షులు కూరెళ్ళ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పోలెపాక నాగరాజు,తరాల వీరేష్ యాదవ్,గుజ్జు నూరి బాబురావు,మూల భూలోక్ రెడ్డి,పరాంకుశం శ్రీహరి, డీఎంఓ ప్రసాద్ రావు,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తో పాటు పలువురు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.కాగా మంగళవారం వ్యవసాయ మార్కెట్ కు మిర్చి తేజ రకం 1576 బస్తాలు విక్రయానికి రాగా క్వింటాలకు గరిష్ట ధర రూ.21659, కనిష్ట ధర రూ.10011, మోడల్ ధర రూ.20659 పలికింది. తాలురకం మిర్చి 317 బస్తాలు విక్రయానికి రాగా గరిష్ట ధర క్వింటాలుకు రూ.11569, కనిష్ట ధర రూ.9205, మోడల్ ధర క్వింటాలుకు రూ.10859 పలికింది.

---




## డీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ...

కేసముద్రం, జనవరి 30, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మంగళవారం సంఘం జిల్లా కార్యదర్శి ఎం.భీముడు, మండల ప్రధాన కార్యదర్శి కీర్తి నాగయ్య, కౌన్సిలర్ కె. శ్రీనివాస్, బుచ్చిరెడ్డి చేతుల మీదుగా డీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భీముడు మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పెండింగు లో ఉన్న డి.ఎల్ వెంటనే మంజూరు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని, స్కావెంజర్ వ్యవస్థను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ షేక్ ఖాదర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, ఐఈడిఆర్పీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని సీఎంకు మంత్రి సీతక్కకు వినతి పత్రం



తాడ్వాయి జనవరి 30 మెజర్ న్యూస్ సూర్య: ఏజెన్సీ ప్రాంతంలోని ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించలని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కు తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి,ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు అరెం లచ్చు పటేల్, టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర నాయకులు పీర్ల కృష్ణబాబు, రాష్ట్ర కార్యదర్శి కోరం సంతోష్ కుమార్, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, భద్రాద్రి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాయం ఆనందరావు,చాపల రమేష్ బాబు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ రావు, ఆదివాసీ న్యాయవాది సూర్ణబాక సత్యనారాయణ, పాయం రాధ, కోరం నందు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## భారాసకు రాణా రాజీనామా



నర్సంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య ): నర్సం పేట నియోజకవర్గ బీఆర్ ఎస్ యువ నాయకుడు గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పార్టీ సభ్యత్వానికి రాజీనా మా చేస్తున్నట్లు మంగళ వారం ప్రకటించారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి లేఖ రాశారు. బీఆర్ఎస్ లో గత సంవత్సరం చేరిన తనకు ప్రాధాన్యత ఇచ్చారని, అయినప్పటికీ వ్యక్తిగత కారణాల రీత్యా, మేజారిటీ ప్రజల ఆకాంక్ష మేరకు డివిజన్ యూత్ కన్వీనర్ పదవికి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుఆయన తెలిపారు. ఇన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీలో సహకరించిన పార్టీ కార్యకర్తలకు, నాయకులు, యువకులకు ఈ సందర్భంగా రాణా కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టభద్రులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి



దేవరుప్పుల జనవరి 30 (మేజర్ న్యూస్ సూర్య): మండల పరిధిలో ని అర్హు లైన పట్టభద్రులు ఓటరుగా ధర ఖాస్తు చేసుకో వాలని తహసీ ల్దా ర్ హుస్సేన్ అన్నా రు. ఈ సందర్భం గా తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఓటు నమోదు దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ ఫిబ్రవరి 6వ తేదీ కాగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన ఫిబ్రవరి 24న, అదేవిధంగా ఫిబ్రవరి 24 నుంచి మార్చి 14 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. అలాగే అభ్యంతరాల పరిష్కారం అనంతరం మార్చి 29వ తేదీతో పాటు తుది జాబితా ఏప్రిల్ 4న విడుదల చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఓటరు నమోదు అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని 2020 నవంబరు 1వ తేదీ నాటికి డిగ్రీ పూర్తయి మూడేళ్లు నిండిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకు జూనియర్ సహాయకులు అధికారి శ్రీధర్ అందుబాటులో ఉంటారని పూర్తి వివరాలకు 8096920517 గల సెల్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ నవీన్ కుమార్ ఆర్ఐ లు రాజు, ఆంధ్రయ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళి

మలహార్ రావు జనవరి 30 మేజర్ న్యూస్ సూర్య: ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు మాట్లాడుతూ.. శాంతి అహింస మానవ సేవను ఆయుధాలుగా తీసుకొని స్వాతంత్ర సమరంలో విజయం సాధించిన మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆవరణం లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వారు నివాళులు అర్పించారు. ఇందులో ఎంపీడీవో నరసింహామూర్తి ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుక్కడపు సత్యనారాయణ, ఒల్లాల రమేష్, ఒల్లాల నాగరాజు, రేపాల హరీష్, ఎల్గూరి శ్రీనివాస్, కుక్కడపు వెంకటేశ్వర్లు, అశోక్, యాంశాని రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఖాదర్ పేట లక్కమారి కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక




చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): లక్కమారి కాపు సంఘం నూతన కమిటీని మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో మంగళ వారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కూస కుమారస్వామి, ఉపాధ్య క్షులుగా కొనుకటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్, పాలకవర్గ సభ్యులుగా సింగిరెడ్డి ప్రతాప్, పెండ్లి కుమారస్వామి, పెండ్లి రాజశేఖర్, సింగిరెడ్డి సురేష్, పెండ్లి రాజేందర్, కూస కరుణా కర్, పెండ్లి రాజేందర్, పెంతల రాజు, కొనుకటి నవీన్, పెండ్లి కొము రెల్లిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కూస రాజయ్య, ఉపాధ్యక్షులు గూడ రాజిరెడ్డి, అనుముల కుమారస్వామి, తోట రమేష్, కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలి

### ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు సురేష్



మహాదేవపూర్. జనవరి 30. మేజర్ న్యూస్ సూర్య, మహదేవపూర్ మండల కేంద్రంలో నిబంధనలు పాటించకుండ నడిపిస్తున్న రైస్ మిల్లు పై చర్యలు తీసుకోవాలని మండల ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ జిల్లా అధికారులను కోరారు, ప్రధాన రహదారి అనుకోని ఉన్న రైస్ మిల్లు యాజమాన్యం నిబంధనలు పాటించకుండా తమ ఇస్తాను సారంగా వ్యవహారిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో రైస్ మిల్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు, మిల్లు నుండి వచ్చే పొట్టు దుమ్ము దూళి వల్ల చుట్టుపక్కల నివాసాల ప్రజల తో పాటు రహదారిపై వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గతంలో వాహన దారుల కళ్ళల్లో మిల్లు నుండి వచ్చే పొట్టు దుమ్ము దూళి పడటంతో ప్రమాదం జరిగిందని అన్నారు.ఎలాంటి నిబంధనలు పాటించని రైస్ మిల్లు పై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు,

# ప్రజల పక్షాన నిలుస్తున్న సూర్య దిన పత్రిక




## జనగామ డిపిఆర్ఓ పల్లవి సూర్య క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




జనగామ సూర్య ప్రతినిధి, జనవరి 30, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారం కోసం , ప్రజల పక్షాన నేటి దిన పత్రిక సూర్య పని చేస్తుందని జనగామ డిపి ఆర్ఓ పల్లవి అన్నారు. మంగళవారం నేటి దిన పత్రిక సూర్య 2024 క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ పల్లవి మాట్లాడారు. కార్య క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో చీఫ్ బి. పురుషోత్తం, జనగామ జిల్లా ప్రతినిధి, హనుమకొండ రమేష్, జర్నలిస్టులు శివరాం, మహేష్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు

# మధ్యాహ్న భోజనం కల్పించాలి




### శిథిలా వ్యవస్థలో ఉన్న జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి

### ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

వర్ధన్నపేట, జనవరి 30, (మేజర్ న్యూస్ సూర్య):వర్ధన్నపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ సభ్యత్వాలు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని 2018లో హామీ ఇచ్చారు.కానీ ఐదు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటికి వరకు కూడా ఆ ఊసే లేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేశారు. దీనివలన ప్రతి ఒక్క విద్యార్థి విద్యకు అందరిని ద్రాక్షగా మారనుంది. రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల నుండి గ్రామీణ ప్రాంతాల నుండి పేద విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్య దొరుకుతుందని అందరూ ప్రభుత్వ కళాశాలలో చేరుతుంటే కానీ గత ప్రభుత్వము నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని అన్నారు. అదేవిధంగా గత సంవత్సరం గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శిధిలా వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని శాంక్షన్ చేసింది కానీ ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి నూతన భవనం నిర్మించాలని అన్నారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్, అధ్యక్షుడు ఎండి సమీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, రామ్ చరణ్, రాజు, మోక్షిత్, అనూష ,పల్లవి, రుచిత, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ జిల్లా ప్రతినిది జనవరి 30 ప్రతినిధి మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీ ప్యాట్ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఈవీఎం, వీవీ ప్యాట్ అవగాహన కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఏనుమాముల గో డౌన్ లో శిక్షణ కొరకు భద్రపరచిన రిజర్వ్ఈవీఎం యంత్రాల్లో 8 యంత్రాలను, వీవీ ప్యాట్లను తీసి ఆయా నియోజకవర్గ ఈ ఆర్ ఓ లను కేటాయించినట్లు తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయం పరిధులైన వరంగల్ జిడబ్ల్యూఎంసీ కార్యాలయంలో, నర్సంపేట తహసీల్దార్ కార్యాలయంలో, వర్ధన్నపేట బస్ స్టేషన్ లలో అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేససినట్లు తెలిపారు. జిల్లాలో ముఖ్యమైన ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం మన హక్కు అని, ఈ వీఎం యంత్రాలు, వీవీ ప్యాట్ల ద్వారా ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలనే దానిపై జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డిపిఆర్ ఓ ఆయూబ్



అలీ, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా ఇన్ఫోర్మ్యాటిక్ అధికారి అప్పిరెడ్డి, పర్యవేక్షకులు విశ్వ నారాయణ, జగదీష్, సదానందం, రమేష్ కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): జాతిపిత స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మహాత్మా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో హింసకు ఏమాత్రం తావివ్వకుండా అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యం తీసుకురావడంలో విజయం సాధించిన మహానీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపల్లి నరసయ్య, ధోని కమలమ్మ, ఆవుల రాములు, భూక్య మైబు సింగ్ రాథోడ్, కుండె కుమారస్వామి, కోరె కుమారస్వామి, తోట రాముడు, లక్క విజయ్, రాజు, బొంత శ్రీనివాస్, మేకల నరసయ్య, భూక్య మోహన్ నాయక్, భాస్కర్, కంచ ప్రభాకర్, మంచిక కుమారస్వామి, మహమ్మద్ ఖయాజ్, చెవ్వ వెంకటేశ్వర్లు, కందిక ప్రవీణ్, గుగులోతు ఈర్య, మెంతుల రమేష్, కంది నారాయణరెడ్డి, హంస వీరస్వామి, భద్రయ్య, మైదం రాకేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారాస నాయకుడికి పితృ వియోగం పరామర్శించిన జిల్లా నాయకత్వం



సీరోల్ జనవరి 30: మేజర్ న్యూస్ (సూర్య): సీరోల్ పరిధిలోని గాజతండా గ్రామ భారాస పార్టీ మాజీ అధ్యక్షులు కేవులా నాయక్ తండ్రి బలరాం నాయక్ (85) మృతి చెందగా వారి భౌతిక కాయాన్ని సందర్శించి వారికి ఘన నివాళి అర్పించినబి.అర్.ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి. పిచ్చిరెడ్డి,బి.అర్.ఎస్. కురవి మండల అధ్యక్షుడు తోట.లాలయ్య వారి వెంట బి.అర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు. సంజీవ నాయక్, సర్పంచ్ జ్యోతిచంద్రు రైతు కోఆర్డినేటర్ మంచిప్రోలు.చంద్రారెడ్డి ఉప సర్పంచ్ అంబటి.శ్రీను, వార్డు సభ్యులు ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బొంత శ్రీనివాస్ బహిష్కరణ...!

## కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ నుండి చెన్నారావుపేట గ్రామానికి చెందిన బొంత శ్రీనివాస్ ను బహిష్కరిస్తున్నట్లు కాంగ్రెస్ చెన్నారావుపేట గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య మంగళవారం తెలిపారు. బొంత శ్రీనివాస్ కాంగ్రెస్ మండల నాయకుడు అని చెప్పుకుంటూ తిరుగుతున్నాడని కాంగ్రెస్ పార్టీకి అతనికి ఎలాంటి సంబంధం లేదన్నారు. అంతేకాక పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడినందున అతన్ని కాంగ్రెస్ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



సీరోల్ జనవరి 30: మేజర్ న్యూస్ (సూర్య): సీరోల్ పరిధిలోని మోద్గులగూడెం జిల్లాపరిషత్ పాఠశాలలో ఈ రోజు స్వయంపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్దులు ఉపాధ్యా యులుగా ఒక రోజు తమ బాధ్యతలను నిర్వర్తించి వారివారి అనుభవాలను తెలిపి ఆనందించారు.ఇందులో భాగంగా కలెక్టర్ గాఆకాశ్, జిల్లా విద్యాశాఖ అధికారిగా రుచిత, మండల విద్యాశాఖ అధికారిగా శాలిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నితిన్, ఉపాధ్యాయులుగా మిగత విద్యార్థులు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని చక్కగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు.



# ఆత్మకూరు ప్రజలకు ఇక అన్నీ ఒక చోట లభ్యం

### దాతల సహకారంతో నిర్మించిన కూరగాయల మార్కెట్

### మార్కెట్ ఏర్పాటు కోసం అహర్నిశలు శ్రమించిన సర్పంచ్ పర్వతగిరి రాజు

### మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూర్ జనవరి 30,( సూర్య న్యూస్): ఆత్మకూరు గ్రామ మండల ప్రజలకు అన్ని రకాల కూరగాయలు, తదితర ఆహార పదార్థాలు ఒకే చోట లభ్యం కానున్నాయని , ప్రజలకు అందుబాటులోనే కూరగాయల మార్కెట్, అంగడి ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత సర్పంచి పర్వతగిరి రాజు పట్టుదల ఫలితమే నని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కొనియాడారు.

మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలమును గుర్తించిన సర్పంచ్ పర్వతగిరి రాజు దాతలను ఒప్పించి వారి సహకారంతో నూతన భవనం, కూరగాయలు అమ్ముకునేందుకు వ్యాపార సముదాయాన్ని, అంగడికి కావలసిన స్థలములో వేలాది ట్రిప్పుల మొరము పోసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సర్పంచ్ కే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ ఆయాములో సర్పంచి చేస్తున్న అభివృద్ధిని చూసి ఊర్వలేని నేతలు ఎన్నో అడ్డంకులు సృష్టించిన కూడా అధిగమించి ఆత్మకూరు పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారన్నారు. ఇప్పటికే జిల్లా, రాష్ట్రస్థాయి ఉత్తమ సర్పంచ్ అవార్డులను అందుకొని జాతీయ స్థాయికి ఎంపిక కావడం అంటే మామూలు విషయం కాదన్నారు. దాని వెనుక ఎంతో కృషి పట్టుదల ఉంటే తప్ప సాధ్యం కాదని ఎమ్మెల్యే ప్రశంసల జల్లుతో సర్పంచ్ రాజు పై వర్షం కురిపించారు. ఇలాంటి యువకుల తోటే గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఉన్న అధికార పార్టీ సర్పంచులు ఈ స్థాయిలో అభివృద్ధి చేశారో వారు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందన్నారు. ఆత్మకూర్ మండల కేంద్రాన్ని మరింత ఆదర్శంగా అభివృద్ధి చేసి చూపిస్తాను అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత, జడ్పిటిసి కక్కెర్ల రాధిక, డాక్టర్ పెరుమల్ల రామకృష్ణ, జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కమలాపురం రమేష్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్లు కాడబోయిన రవి యాదవ్, సదయ్య, రేవూరి జయపాల్ రెడ్డి, మత్స్య శాఖ చైర్మన్ బయ్య తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బరుపట్ల కిరీటి, వెల్ద వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్యామ్, మండల యూత్ అధ్యక్షులు తనువుల సందీప్, తదితరులు పాల్గొన్నారు.



## అహింస వాధి గాంధీ జీ

### నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట ప్రతినిధి: మేజర్ న్యూస్ (సూర్య ):దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో హింసకు ఏమాత్రం తావివ్వకుండా అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యం తీసుకురావడంలో విజయం సాధించిన మహానీయుడు గాంధీ అని పట్టణ కాంగ్రెస్ నాయకులుఅన్నారు. మంగళవారం స్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు,, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్లు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో హింసకు ఏమాత్రం తావివ్వకుండా అహింస మార్గం ద్వారా స్వాతంత్ర్యం తీసుకురావడంలో విజయం సాధించిన మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్,మెరుగు సాంబయ్య, తుమ్మలపెల్లి సందీప్,జూలపెల్లి రాజేశ్వర్ రావు, దూడేలా సాంబయ్య, వేముల సారంగం గౌడ్,ఓర్సు సాంబయ్య, గాజుల రమేష్, పేరం బాబురావు,బాణాల శ్రీనివాస్-ప్రసన్న, కీసరి వెంకటేశ్వర్లు, గోపు మహేందర్ రెడ్డి, కొప్పు అశోక్, ఎస్ కే, ఖాజాబీ, గద్ద జ్యోతి, దేశి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకందారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరుప్పుల జనవరి 30 (మేజర్ న్యూస్ సూర్య): మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గొర్రెల మేకల పెంపకం దారుల మండల అధ్యక్షులు భూమండ్ల కుమార్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన దేవరుప్పుల ఎస్సై శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది క్రిష్ణమూర్తి గౌడ్. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ నాయకులు, తోటకూరి పాండు కృష్ణ సుడిగేల హనుమంతు మరాటి మల్లేష్ తోటకూరి కృష్ణయ్య దావెర అనిల్ దూదిమేట్ల సోమలింగం జక్కుల గంగరాజు కుమార్ ఉప సర్పంచ్ మరాటి కృష్ణ దూడల రాజు కాసాని రాజు ఎల్లబోయిన భిక్షపతి నవీన్ మరసాని శ్రీను కాసాని బుచ్చయ్య మరాటి మల్లేష్ పెద్ద కురుమ మరాటి క్రిష్ణ ఎల్లబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



కాటారం, జనవరి 30, మేజర్ సూర్యా న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామపంచా పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కుష్టి వ్యాధి పై కాటారం మెడికల్ ఆఫీసర్ ఎం మౌనిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ శరీరంపై తెల్ల మచ్చలు కనబడే అవి మొద్దు బారిన లక్షణాలు ఉంటే ప్రాథమికంగా కుష్టు లక్షణాలు ఉన్నట్లుగా నిర్ధారణ చేయవచ్చునన్నారు. అనంతరం సత్వర చికిత్స ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని వివరించారు. కుష్టు వ్యాధి గ్రస్తులపై వివక్ష చూపకూడదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నిర్మల, హెల్త్ అసిస్టెంట్, రాజు, ప్రిన్సిపాల్ విజయ, ఏఎన్ఎం విజయలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం

### వృత్తిలో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా

ఇనుగుర్తి జనవరి 30 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ తమ తరగతి గదిలో జరిగిన అనుభవాలు గురించి తెలుపుతూ, ఉపాధ్యాయ వృత్తి, అన్ని వృత్తులలో కెల్లా గొప్పదని మాకు ఈరోజు తెలిసిందని సమాజానికి గురువు మూలమని, అలాంటి వృత్తిలో ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించడం, మరుపురాని జ్ఞాపకంగా చెప్పవచ్చని అన్నారు. స్వయం పరిపాల దినోత్సవం లో ప్రధానోపాధ్యాయులుగా బి. పరమేష్, ఎంఈఓ ఏన్. సింధుజ, డి ఈ ఓ వర్దోలు లక్ష్మీప్రసన్న, డిప్యూటీ డి ఈ ఓ కొంతం సౌమ్య, వ్యవహరించగా దాదాపు 36 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుగా, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్, ఏ యాకయ్య, కుమారస్వామి, కిషన్, దేవేందర్, సమ్మిరెడ్డి, ప్రవీణ్ కుమార్, నారాయణ, యాదగిరి, శిరీష, యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు